ప్రజల మాట ప్రగతి బాట

కూకట్‌పల్లి నియోజకవర్గం

### డిసెంబర్ 14 నుంచి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రుడి కల్యాణం



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న తనికెళ్ల భరణి తదితరులు

ఖైరతాబాద్, అక్టోబర్ 25 : లోకకల్యాణార్థం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర ఆరాధ్య జనసేవా వాహిని ట్రస్ట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 14 నుంచి 17 వరకు సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కల్యాణం, వీధి పళ్లెం క్రతువులను నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు తాడికొండ విజయ్ కుమార్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహోత్సవానికి సంబంధించిన బ్రోచర్లను ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణి, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఏఎస్ ముక్తేశ్వర రావు, సీనియర్ పాత్రికేయులు వల్లీశ్వర్, ప్రముఖ పౌరాణికులు బంగారయ్య శర్మతో కలిసి ఆవిష్కరించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ యావత్ ప్రజానీకం ఈతి బాధలు, భయభ్రాంతులు, కరువు కాటకాలు, అనారోగ్య సమస్యలు, అకాలమరణాలు, ప్రకృతి వైపరీత్యాలు, ఉగ్రవాదుల విధ్వాంసాదాడులు, యుద్ధాలు, అంతర్గత కలహాలు, రాజకీయ సంక్షోభం తదితర ఆపదలు తొలగిపోవాలన్న సంకల్పంతో ఈ మహోత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శృంగేరీ శారద పీఠాధీశ్వరులు జగద్గురు శంకరాచార్య, హింపీ విరుపాక్ష పీఠాధీశ్వరులు విద్యారణ్యభారతి స్వామి, పుష్పగిరి పీఠాధీశ్వరులు విద్యా శంకరా భారతి స్వామి, శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి పర్యవేక్షణలో ఈ మహోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ మహాక్రతువుకు భక్తులు అశేష సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సుధాకర్ గుప్తా, తాడికొండ శశిభూషణ్, శశిధర్, యమునా పాఠక్, నందితా కపూర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయంలో హుండీలు చోరీ

బంజారాహిల్స్,అక్టోబర్ 25: అమ్మవారి ఆలయంలో ప్రవేశించిన దుండగులు హుండీలను ఎత్తుకెళ్లిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ సమీపంలోని నాగదేవత ఆలయంలో ఈనెల 24న అర్ధరాత్రి దాటిన తర్వాత ఇద్దరు దుండగులు గేటు తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించారు. ఆలయం ఆవరణలో ఉన్న రెండు హుండీలు తస్కరించా రు. బుధవారం ఆలయ నిర్వాహకులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హుండీలో సుమారు రూ.20వేల వరకు నగదు ఉండవచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆలయంలోని సీసీ ఫుటేజీని సేకరించిన పోలీసులు దొంగల కోసం గాలింపు చేపట్టారు.

### రోగులకు మెరుగైన సేవలు అందించాలి

బోడుప్పల్, అక్టోబర్25: బస్తీదవాఖానల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మేడిపల్లి కమలానగర్ బస్తీదవాఖాన, చెంగిచర్ల బస్తీదవాఖానలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవల ను ఆయన అడిగి తెలుసుకునారు. సమయపాలన పాటించాలని, డయాగ్నోస్టిక్స్ రక్తనమూనాలను, స్టాక్, రికార్డుల నిర్వహణను,ఆన్‌లైన్ పోర్టల్‌లోని అప్‌డేట్లను పరిశీలించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL, MEDCHAL-MALKAJGIRI DISTRICT**
**AT : MEDCHAL**
**E.P.No. 64 OF 2022**
**IN**
**O.S.No.183 OF 2003**

Between:
K. Madhumathi.
... DECREE HOLDER/PLAINTIFF
Vs.
Potluri Vijaya Kumari and others.
...JUDGEMENT DEBTORS/DEFENDANTS
To
1. Potluri Vijaya Kumari, W/o P.R. Krishna Prasad, aged about 42 years, Occ: House-wife R/o Mahesh Nagar, Hyderabad.
2. Smt. S. Jogni Bai, W/o Late S. Harichand, aged about 74 years, Occ: House-hold.
3. S. Shivalal Yadav S/o late S. Harichand, aged about 54 years, Occ: Business.
4. S. Ashok Yadav S/o late S. Harichand, aged about 49 years, Occ: Business.
5. S. Rajender Yadav S/o Late S. Harichand, Aged about 44 years, Occ: Business.

Judgement debtors 2 to 5 are R/o H.No. 76, Tirumalgiri Bazar, Secunderabad.
... JUDGEMENT DEBTORS/DEFENDANTS.
Madam/Sir,
Please take notice that the decree holders have filed the above E.P. No.64 of 2022 seeking execution of the decree as per the judgment passed by Hon'ble Principal Junior Civil Judge, Ranga Reddy District in O.S.No.183 of 2003 and the same is posted to 01-11-2023 for your appearance.
Therefore, please make it convenient to be present on 01-11-2023 at 10.30 A.M. before above mentioned Hon'ble Court without fail. Otherwise the matter will be decided in ex-parte.
(BY ORDER OF THE COURT)
**Sd/- Y.KONDAL REDDY, Advocate**
R/o Plot No.64, Srinivasa Colony, Hydernagar, Kukatpally, Hyderabad.
Off: Flat No.309, My Home Mountview Apartments, Navodhaya Colony, Srinagar Colony, Hyderabad
Cell Nos.9848296495, 9440496495.
COUNSEL FOR DECREE HOLDERS.

# దివ్యాంగులు, వృద్ధులు..ఇంటినుంచే ఓటేయొచ్చు

- కూకట్‌పల్లిలో వృద్ధులు 4,919
- దివ్యాంగులు 5,444
- ఫారం-12డీ తో దరఖాస్తుల స్వీకరణ



ఎన్నికల నిర్వహణపై చర్చిస్తున్న ఆర్‌వో, అధికారులు (ఫైల్)

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 25 : దివ్యాంగులు, వృద్ధులు ఓటుహక్కును వినియోగంచుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చేది. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులు, వృద్ధుల కోసం చక్రాల కుర్చీలు, సహాయకులను ఏర్పాటు చేసినప్పటికీ ఇంటినుంచి వారు పోలింగ్ కేంద్రానికి రావడానికి కష్టం. ఓటుహక్కు వినియోగించుకోవాలని ఉన్నప్పటికీ పరిస్థితులు అనుకూలించకపోవడంతో వారంతా ఓటింగ్‌కు దూరంగా ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ సమస్యను పరిష్కరించే దిశగా కేంద్ర ఎన్నికల సంఘం 80 ఏండ్ల దాటిని వృద్ధులు.. దివ్యాంగులకు ఇంటినుంచి ఓటుహక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు. ఇప్పటికే కర్ణాటకలో జరిగిన ఎన్నికలలో వృద్ధులు, దివ్యాంగులకు ఇంటినుంచే ఓటువేసే అవకాశం కల్పించడంతో ఆ వర్గాలకు చెందిన ఓటర్లు భారీగా ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇదే తరహాలో ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో సైతం ఇంటినుంచే ఓటుహక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడంతో ఆ దిశగా ఎన్నికల నిర్వహణ అధికారులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

**ఫారం-12డీ తో దరఖాస్తులు..**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో 4,47,523 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 2,34,575, స్త్రీలు 2,12,828, ఇతరులు 120, సర్వీస్ ఓటర్లు 39 మంది ఉన్నారు. ప్రచురించిన ఓటరు జాబితా ప్రకారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో 80 ఏండ్లకు పైబడిన వృద్ధులు 4919 మంది ఓటర్లు.. దివ్యాంగులు 5444 మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న దివ్యాంగులకు అవగాహన కల్పిస్తూ పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటుహక్కును వినియోగించుకోలేని వారు ఫారం-12డీతో దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికే ఆయా వర్గాల ఓటర్లకు ఎన్నికల సంఘం కల్పించిన అవకాశంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకుంటే బీఎల్‌వోలు ఇంటికంచ్చి వివరాలను నమోదు చేసుకుంటారు. పోలింగ్‌కు ఐదు రోజులముందు పోస్టల్ బ్యాలెట్ పత్రాలను వారికి అందజేశారు. ఉద్యోగుల తరహాలో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, వృద్ధులు ఇంటినుంచే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోవచ్చు.

**పోలింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు..**



ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఈవీఎంల పనితీరు, ఎన్నికల విధానంపై ఇప్పటికే కాలనీలు, బస్తీలలో అవగాహన కల్పిస్తున్నాం. కొత్తగా ఓటుహక్కు పొందిన యువ ఓటర్లు, మహిళలు ఓటుహక్కును వినియోగించుకునేలా కృషి చేస్తున్నాం. దీనిలో భాగంగా ఎన్నికల సంఘం దివ్యాంగులకు, వృద్ధుల కోసం కల్పించిన ఇంటినుంచే ఓటుహక్కుపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం. ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఫారం-12డీ అందుబాటులో ఉంది. ఆసక్తిగల వృద్ధులు, దివ్యాంగులు ఫారం-12 డీతో దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నాం.

– టి.శ్యాంప్రకాశ్, ఆర్‌వో, కూకట్‌పల్లి

## యాదాద్రిలో ఎమ్మెల్యే కృష్ణారావు పూజలు



యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం శ్రీలక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ మూడోసారి బాధ్యతలు చేపట్టాలని కోరుకుంటూ పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బీఆర్‌ఎస్ పార్టీ నేతలున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 25

### పూజలు, అన్నదానం..



కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లోని విజయకనకదుర్గ ఆలయంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా చల్లగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 25

## నేటి నుంచి కార్పొరేటర్ల ప్రచారం

బాలానగర్, అక్టోబర్ 25 : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు గెలుపునకు మద్దతుగా బాలానగర్, ఫతేనగర్ డివిజన్ల కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్‌లు ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమాలను చేపడుతునున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం 8 గంటలకు బాలానగర్ డివిజన్ పరిధి ఫిరోజ్‌గూడలోని శ్రీశ్రీవీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని పూల్‌బాగ్‌కాలనీ, సత్తిరెడ్డికాలనీ, అంతమ్మగూడలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. ఫతేనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని గౌతంనగర్‌లో ఆలయంలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం గెలుపే ధ్యేయంగా ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మాధవరం కృష్ణారావును గెలిపించాలని కోరనున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేలాధి కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి చేసిన మాధవరం కృష్ణారావును గెలిపించుకొని రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలను ప్రజలకు వివరంగా వివరించనున్నట్లు తెలిపారు.

**కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు పాదయాత్ర..**

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 25 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను ఓటర్లందరికీ వివరిస్తూ.. బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు కోసం నేటినుంచి పాదయాత్ర చేయనున్నట్లు కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావు హ్యాట్రిక్ విజయం సాధించాలన్న లక్ష్యంతో ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. నేడు ఉదయం 8 గంటలకు కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ధర్మారెడ్డి కాలనీ ఫేజ్–1లో ఇంటింటికీ ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### ప్రొఫెసర్ ఉమామహేశ్వర్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 25: ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఉమామహేశ్వర్ వనమాలను ప్రతిష్టాత్మక పురస్కారం వరించింది. సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ ఇండియా (ఎస్ఏఈ ఇండియా) దక్షిణ భారతదేశ విభాగం అందించే లీడర్‌షిప్ అవార్డును ఆయ న అందుకున్నారు. ఇటీవల చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఎస్ఏఈ ఇండియా దక్షిణ భారతదేశ విభాగం పనితీరులో నాయకత్వ పాత్ర పోషించినందుకు ఆయనకు ఈ అవార్డును ప్రకటించారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్ఏఈ కాలేజియేట్ క్లబ్ స్థాపించి, దాదాపు పదేళ్లుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో పలు వాహనాలు రూపొందించి బహుమతులు కైవసం చేసుకునేలా తీర్చిదిద్దారు. ఈ క్లబ్ ద్వారా జాతీయ స్థాయిలో పలు అవార్డులను సైతం విద్యార్థులు సాధించారు. గతేడాది సైతం ఈ అవార్డును ప్రొఫెసర్ ఉమామహేశ్వర్ గెలుచుకోవడం విశేషం. ప్రస్తుతం ఆయన ఎస్ఏఈ హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు అభినందించారు.